## క్లుప్తంగా

### నాణ్యతలో రాజీపడొద్దు

గంట్యాడ: నాడు–నేడు పనుల నాణ్యతలో రాజీ పడొద్దని సర్వశిక్ష అభియాన్ డీఈ యు.కిషోర్ సూచించారు. మండలంలోని పెదవేమలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు–నేడు ఫేజ్–2లో భాగంగా చేపడుతున్న పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. డైనింగ్ హాలు, క్లాస్ రూమ్స్‌లు, మరుగుదొడ్లను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఏఈ ఆనంద్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పి.కార్తీక్, హెచ్ఎం ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయురాలికి సన్మానం

కొత్తవలస: విధి నిర్వహణలో ఉద్యోగులు అందించిన సేవలే వారికి గుర్తింపునిస్తాయని ఎంఈఓ బండారు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు చిట్టిల్ల సన్యాసమ్మ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేయడంతో శుక్రవారం పాఠశాలలో ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సీహెచ్.ఈశ్వరరావు, యూటీఎస్ నాయుకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రైతులు ఇబ్బంది పడకూడదు

గుర్ల: రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని డీఎల్‌డీఏ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, మండల అడ్వైజరీ కమిటీ చైర్మన్ ముద్దాడ కేశవరావు అధికారులను కోరారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అడ్వైజరీ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. రైతుభరోసా పీఎం కిసాన్‌కు దరఖాస్తు చేసుకోని రైతులకు సమాచారం అందించి వెంటనే ఆన్‌లైన్ చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా, మండల వ్యవసాయ అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ కెంగువ మధుసూదనరావు, మంత్రి వెంకటరమణ, ఏఓ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

గజపతినగరం: విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు ప్రణాళికతో కృషిచేయాలని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ ఆర్.సుహాసిని అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత, పొదుపు ఆవశ్యకత, బ్యాంక్ ఖతా నిర్వహణ, నగదు నిల్వపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పీఓలు సుగుణకుమారి, చల్లా శ్రీనివాసరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ మాధవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరా బంద్

గంట్యాడ: రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న కారణంగా మండలంలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏడీ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొఠారుబిల్లి, కితుబర్తి, బుడతనాపల్లి, పెణసాం, చినమానపురం, గొడియాడ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

### ఎమ్మెల్యే పరామర్శ

బొండపల్లి: వైఎస్సార్‌సీపీ మండల పూర్వ అధ్యక్షుడు, బి.రాజేరు గ్రామ సర్పంచ్ ఈదుబిల్లి కృష్ణ సతీమణి ఈదుబిల్లి సన్యాసమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శుక్రవారం బి.రాజేరు వెళ్లి కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, పార్టీ రాష్ట్ర నాయకుడు బి.వి.ప్రభాజీ, పలువురు నాయకులు ఉన్నారు.

### ఈ–క్రాప్‌తో రైతులకు మేలు

గంట్యాడ: పంటల సాగుకు సంబంధించి ఈ–క్రాప్, ఈకేవైసీ చేయించుకోకపోతే పంట బీమా, మద్దతు ధర, పంట నష్టపరిహారం వంటి ప్రయోజనాలు పొందలేరని జిల్లా వ్యవసాయ అధికారి వి.తారకరామారావు అన్నారు. మండలంలోని కొండతామరపల్లి, రేగుబిల్లి రైతుభరోసా కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ–క్రాప్, ఈకేవైసీకి నమోదు ఎంత వరకు పూర్తిచేశారని గ్రామ వ్యవసాయ సహాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ–క్రాప్ నమోదులో నిర్లిప్తత తగదన్నారు. ఇప్పుడు చేయించుకోకపోతే పంట విక్రయ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులకు అవసరం మేరకు వాటిని సరఫరా చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రైతుశిక్షణ కేంద్రం ఏడీఏ ఆనందరావు, మండల వ్యవసాయ అధికారి బూసే శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సీపీఎస్ రద్దు చేయాలి కోరుతూ..

గజపతినగరం: ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను తీసుకురావాలని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి చింత భాస్కరరావు కోరారు. గజపతినగరం యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం నాలుగు మండలాల యూటీఎఫ్ నాయకులు, సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఓపీఎస్ సాధించే వరకు శాంతియుతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. ఓపీఎస్ అమలు చేయాలని ప్లకార్డులు చేతపట్టుకొని కోరారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ కిల్లాడ అప్పారావు, జిల్లా సీపీఎస్ కన్వీనర్ పి.రామ్‌ప్రసాద్, గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాల యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ఊరూరా వైద్య సేవలు


చీపురుపల్లి రూరల్: గరివిడి మండలం దువ్వాంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో హెల్త్‌కిట్లు అందజేస్తున్న బొత్స సందీప్


లక్కవరపుకోట: రెల్లిగౌరమ్మపేటలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా నిపుణులైన వైద్యులు గ్రామాల్లో పర్యటించి రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేస్తున్నారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలందించేందుకు కార్పొరేట్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. చీపురుపల్లి, ఎస్.కోట, గజపతినగరం నియోజక వర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఎల్.కోట మండలం రెల్లిగౌరమ్మపేట, ఎస్.కోట మండలం పోతనాపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని రోగులకు మందులు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్


శృంగవరపుకోట: పోతనాపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో అందిస్తున్న వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు


జామి: వెన్నె గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు


శృంగవరపుకోట: పోతనాపల్లిలో మహిళకు ఆరోగ్య సురక్ష కిట్ అందిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, తదితరులు


మెంటాడ: గజపతినగరం మండలం కొణిశ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, తదితరులు


చీపురుపల్లి రూరల్: పెదనడిపల్లిలో ఆరోగ్య సురక్ష శిబిరంలో హెల్త్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష


బొండపల్లి: ఒంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు


గుర్ల: చోడవరంలో జగనన్న సురక్ష శిబిరంలో ఓపీ వివరాలను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు బొత్స సందీప్


గంట్యాడ: బోనంగిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ హైమావతి


కొత్తవలస: గనిశెట్టిపాలెంలో ఆరోగ్య సురక్ష శిబిరంలో ఓపీ నమోదు చేసుకునేందుకు వరుసలో కూర్చున్న రోగులు


వేపాడ: నల్లబిల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు

## రైతులకు మెరుగైన సేవలందించాలి


మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కృష్ణ

బొండపల్లి: పాడిపశువులకు మెరుగైన వైద్య సేవలతో పాటు పశుపోషణలో రైతులకు సలహాలు, సూచనలు అందించేందుకు పశువైద్య సిబ్బంది కృషిచేయాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాళ్లపూడి కృష్ణ అన్నారు. బొండపల్లి ఆర్‌బీకేలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రబీ సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులను ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ మల్లికార్జునరావు, ఏఈఓ సంతోష్‌కుమార్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కోరాడ సత్యనారాయణ, సీహెచ్ అప్పారావు, ఎస్.శ్రీనివాసరావు, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వందశాతం పూర్తిచేయాలి


గృహ లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌసింగ్ ఏఈఈ రమణమూర్తి

బొండపల్లి: జగనన్న లేఅవుట్‌ల్లో ఇళ్ల నిర్మాణాలను శతశాతం పూర్తిచేయాలని హౌసింగ్ ఏఈఈ బి.వి.రమణమూర్తిరాజు సూచించారు. మండలంలో రోళ్లవాక గ్రామంలోని జగనన్న లేఅవుట్‌లో శుక్రవారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. హౌసింగ్ లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే రాయితీలపై, కాలనీలో కల్పిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ సంతోష్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు తాళ్లపూడి అప్పలనాయుడు, సుంకరి రామునాయుడు, కెల్ల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని నల్లబిల్లి గ్రామంలో హౌసింగ్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్ నేతృత్వంలో అధికారుల బృందం జగనన్న లేఅవుట్‌లో పర్యటించి ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. గ్రామంలో సొంత స్థలాల్లో 52 మందికి, జగనన్న లేఅవుట్‌లో 12 మందికి ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 37 ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు, ఏపీఓ ఆదిలక్ష్మి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

## బుచ్చిఅప్పారావు సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


జామిలో జి.బి.అప్పారావు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, నెక్కల నాయుడుబాబు

జామి: వెనుకబడిన వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు గొర్రెపాటి బుచ్చిఅప్పారావు ఎంతగానో కృషి చేశారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని జామి బజారు సెంటర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త జామి మండలం విజినిగిరి గ్రామానికి చెందిన గొర్రెపాటి బుచ్చిఅప్పారావు జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబుతో కలిసి ఎమ్మెల్యే శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా బుచ్చిఅప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బువరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, పార్టీ జిల్లాప్రచార విభాగం అధ్యక్షుడు గుడివాడ రాజేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, విశ్రాంత ఏపీపీ జానకిరామారావు, న్యాయవాది అల్లు సత్యాజీ, నేతలు కిలారి సూర్యారావు, కరక దశరథ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అలాగే విజినిగిరిలో సర్పంచ్ కిలారి సూర్యారావు ఆధ్వర్యంలో జి.బి.అప్పారావు జయంతి వేడుకలు నిర్వహించారు.

### 225 మంది ఉద్యోగాలకు ఎంపిక

శృంగవరపుకోట: పుణ్యగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ), ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాబ్‌మేళా విజయవంతం అయినట్లు కళాశాల జేకేసీ కోఆర్డినేటర్ డా. జి.ఈరన్న చెప్పారు. జిల్లాలో వేర్వేరు ప్రాంతాల నుంచి సుమారు 500 మందికి పైగా నిరుద్యోగులు మేళాకు హాజరయ్యారు. వారిలో 225 మంది ఉద్యోగాలకు ఎంపికై నట్లు చెప్పారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రతీ నియోజకవర్గంలో ప్రతీ నెలా జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాలను యువత వినియోగించుకోవాలని కోరారు.

## పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వేపాడ: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాలతో పేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. వీలుపర్తి సచివాలయం పరిధిలో వెల్దాం, రాయుడుపేట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఆయా పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో సోలార్ ల్యాంపులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా.. త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలు, కుల, మతాలతకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థలతో పాలనను ప్రజలకు చేరువ చేశామన్నారు. దేశంలో మన రాష్ట్రంలోనే ఠంచనుగా ఒకటో తేదీన ఇంటి తలుపుతట్టి పింఛన్ డబ్బులు అందజేస్తున్నారని, ఈ ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో జేజేఎం నిధులతో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు వేస్తున్నట్లు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రతీ సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి మీ ఆశీస్సులు అందించి మరోసారి సీఎంగా అవకాశం కల్పించాలని కో రారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యవంతుడు, ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, ఏసీఎస్ ఇన్‌చార్జి బోజంకి శ్రీను, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, స్థానిక నాయకులు గోకేడ సత్యంనాయుడు, రావాడ వెంకటరావు, పి.అప్పలనాయుడు, ఎంపీటీసీ టి. విరమణ, బీల సతీష్, నిరుజోగి శ్రీను, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా, వంట సామగ్రి పంపిణీ

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని అర్తమూరు ప్రాథమికోన్నత పాఠశాల, తాటిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు స్పోర్ట్సు కిట్లును, మధ్యాహ్న భోజనం వండేందుకు అవసరమైన వంటపాత్రలను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధుల చేతులమీదుగా అందజేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అర్తమూరు సర్పంచ్ పొన్నాడ కుమార్, ఎంపీటీసీ పతివాడ గురునాయుడు, గంగుపల్లి సత్యం, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎడ్ల అప్పారావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు వి.గౌరినాయుడు, వాండ్రంగి వెంకటేష్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


గుర్ల: రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం అప్పారావు, పీడీ తిరుపతిరావు

గుర్ల: రాష్ట్రస్థాయి బాడ్మింటన్, యోగా పోటీలకు వల్లాపురం హైస్కూల్ నుంచి ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీడీ తిరుపతిరావు శుక్రవారం తెలిపారు. బాల్‌బాడ్మింటన్ పోటీలకు నలుగురు, యోగా పోటీలకు ముగ్గురు ఎంపికైనట్లు చెప్పారు. వారంతా ఈనెల 28న పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైనా విద్యార్థులను హెచ్ఎం అప్పారావు, యోగా శిక్షకుడు హరిబాబు అభినందించారు.


జామి: రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కుమరాం కేజీబీవీ విద్యార్థినులతో ప్రిన్సిపాల్ జ్యోతి

- జామి: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ యోగా, బ్యాడ్మింటన్, జూడో పోటీలకు కుమరాం కేజీబీవీ విద్యార్థినులు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ స్టేడియంలో జరిగిన పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్–19 యోగా, బ్యాడ్మింటన్, జూడో పోటీలకు ఎంపికయ్యారు. వారిని పాఠశాల ప్రిన్సిపాల్ బి.జ్యోతి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. అలాగే వేణుగోపాలపురం డైట్ కళాశాలలో గురువారం జరిగిన జిల్లాస్థాయి ఫోక్‌డాన్స్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు రెండో స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## సంక్షిప్తంగా..

### 22 నుంచి ధర్మపథ వార్షికోత్సవాలు

చీపురుపల్లి: ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 22 నుంచి పట్టణంలోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ధర్మపథ వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి జి.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 నుంచి 28 వరకు ఉత్సవాలు ఉంటాయని పేర్కొన్నారు. అందులో భాగంగా దేవస్థానంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

### అయ్యప్ప ఆలయానికి రూ.1.10 లక్షలు విరాళం

చీపురుపల్లి: పట్టణంలోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సమీపంలో నిర్మిస్తున్న శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయానికి రాజాం మండలం బొద్దాంకు చెందిన చిట్టి మహేష్ రూ.1.10 లక్షలు విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు గంట్యాడ విష్ణు, అప్పికొండ ఆదిబాబు, దాసరి రవి, ఎస్‌వీజీ శ్రీనివాసరావులకు శుక్రవారం ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ నిధులతో ఆలయ శ్లాబు నిర్మాణానికి అవసరమైన సిమెంట్‌ను కొనుగోలు చేయాలని దాత కోరారు.


### రెడ్‌క్రాస్ బ్రాంచ్ ఏర్పాటుకు వినతి


శృంగవరపుకోట: మండల కేంద్రంలో రెడ్‌క్రాస్ సొసైటీ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ మెంబర్ సూర్యారావు, లైఫ్ మెంబర్ ధనుంజయ్ శుక్రవారం తహసీల్దార్ డి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. సంస్థ నిబంధనల మేరకు ఎస్.కోటలో బ్రాంచ్ ఏర్పాటుకు అవసరమైన అన్ని వసతులు ఉన్నాయన్నారు. సబ్‌డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఏర్పాటుకు అనుమతివ్వాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అన్నారు.

### వినతులు పరిష్కరించాలి

వేపాడ: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన వినతుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు బాధ్యత వహించాలని మండల ప్రత్యేకాధికారి పీఎస్‌వీ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కన్వర్జెన్సీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గృహనిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్య, వైద్యం, గృహ నిర్మాణం, ఉపాధి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఐకేపీ తదితర శాఖల పనితీరుపై సమీక్షించారు.

## ఉత్సాహంగా నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు


దత్తిరాజేరు: జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


శృంగవరపుకోట: బాస్కెట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు

గజపతినగరం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ సభ్యుడు గార తవుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం ప్రారంభించారు. క్రీడల్లో గెలుపోటములు సాధారణమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. అండర్–14, 17 విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో 5 మండలాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్, వాలీబాల్, యోగా తదితర 9 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు మండల సురేష్, బెల్లాన త్రినాథరావు, రేగ గోవింద, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, నియోజకవర్గ క్రీడల కన్వీనర్ చింత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం డి.తిరుపతిరావు తెలిపారు. గజపతినగరంలో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో అండర్–17 త్రోబాల్ విభాగంలో ఎం.పూజిత, అండర్ –14 వాలీబాల్‌లో జి.హర్ష, త్రోబాల్ అండర్–14 విభాగంలో ఆర్. చైతన్య, జి.హర్ష, ఎం.మహిత, కె.కళ్యాణి, తనూజ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. వారికి ఉపాధ్యాయులు అభినందించారు.

### బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలు

శృంగవరపుకోట: మండలంలోని వెంకటరమణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ అండర్–14, 17 విభాగాల్లో బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. హెచ్ఎం కె.లక్ష్మి నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీలను సర్పంచ్ మంచిన శివకోటి, ఎంపీటీసీ రాపర్తి రామచంద్రరావు, గ్రామపెద్దలు రాపర్తి సాధు, కనిశెట్టి ఈశ్వరరావు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎల్.వి.రమణ ప్రారంభించారు. ఈ పోటీల్లో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులను స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందించారు.